## ఎంపీ సంతోష్‌కుమార్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మామ మజ్జిగ నర్సింహయాదవ్ సంస్మరణ సభ గురువారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్‌ను బీఆర్ఎస్ నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సిహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్, ప్రదీప్ అగర్వాల్, నరేందర్, మురళి మర్యాదపూర్వకంగా కలిశారు.
– మెహిదీపట్నం, అక్టోబర్ 26

## ఎమ్మెల్యే మెరాజ్ హుస్సేన్ పర్యటన



నాంపల్లి నియోజకవర్గంలో గురువారం ఎమ్మెల్యే జాఫర్ మెరాజ్ హుస్సేన్ పర్యటించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
– మెహిదీపట్నం, అక్టోబర్ 26

## 'మేరా మట్టి ..మేరా దేశ్'లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

మహేశ్వరం, అక్టోబర్ 26: మేరా మట్టి.. మేరా దేశ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా యువజన శాఖ అధికారి ఐదయ్య తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 7 వేల 5 వందల ప్రాంతాల్లో సేకరిస్తున్న మట్టి, చెట్లు ఇతర నమూనాలతో ఢిల్లీలో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేసే విధంగా భారత ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మండలంలోని 31 గ్రామ పంచాయతీ ల్లో మట్టి నమూనాలను సేకరించి అట్టి నమూనాలను జిల్లా కు పంపించనున్నట్లు తెలిపారు. ఈ నెల 30 వరకు నిర్వహించే కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్సింహులు, ఎంపీవో రవీందర్‌రెడ్డి,కార్యదర్శులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పూజలు.. నిమజ్జనం

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 26: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దేవాలయాలు, మండపాలలో ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహ నిమజ్జన ఊరేగింపులు గురువారం తెల్లవారుజాము వరకు కన్నుల పండువగా కొనసాగాయి. కాటేదాన్ పద్మశాలిపురం లక్ష్మమ్మ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న జైతామాది యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహ చీరకు వేలం పాట నిర్వహించారు. అమ్మ వారి చీరను కైవసం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి పట్టుచీరను సంకూరి జయప్రకాశ్ రూ 3.75 లక్షలకు దక్కించుకున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను గెలిపించాలి

• బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ



లంగర్‌హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కార్వాన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ

మెహిదీపట్నం అక్టోబర్ 26 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి కార్వాన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం లంగర్‌హౌస్ డివిజన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కావూరి వెంకటేశ్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మిత్ర కృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తాను కార్వాన్ నియోజకవర్గంలో ఘనవిజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రారెడ్డి, తదితరులు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 26 : ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పెద్దషాపూర్ గ్రామంలోని ఎస్సీరెడ్డి గార్డెన్‌లో నిర్వహించే సభ ఏర్పాట్లను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేసే విధంగా ప్రజలకు వివరించాలని సూచించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మధ్యలో ఉంటున్నట్లు తెలిపారు. మరోసారి రాజేంద్రనగర్‌లో ప్రకాశ్ గౌడ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని సూచించారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్‌రావు, జిల్లా నాయకుడు నీరటి రాజుముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ దవాణాకర్ గౌడ్, సర్పంచ్ దేవానాయక్,రామునాయక్,లాల్ సింగ్‌నాయక్,ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఉదయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**హాజరుకానున్న ఎంపీ, ఎమ్మెల్యే**

నేడు నిర్వహించే సభకు ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొంటారని తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రైతుల వ్యతిరేకి కాంగ్రెస్

• బీఆర్ఎస్ పార్టీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్



మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 26: రైతు బంధు పథకాన్ని ఆపాలని కుట్రలు చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నేతలు లేఖ రాయడం దుర్మార్గమైన చర్య అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు బంధు పథకాన్ని ఆపాలని కాంగ్రెస్ పార్టీ నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాయడం సిగ్గు చేటన్నారు. అన్నదాతలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌కు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. రాజకీయ లబ్ది కోసం పేద ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాన్ని అమలును నిలిపి వేయాలని కాంగ్రెస్ నేతలు కుట్రలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే రాష్ట్రం నంబర్ వన్‌గా ఉందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కూడా రైతు బంధు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు పథకాలను అమలు చేయడం లేదని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఓడించలేరన్నారు. మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని పాలించడం ఖాయమన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



తలాబ్‌కట్ట వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ దామోదర్, సిబ్బంది

చార్మినార్, అక్టోబర్ 26 : ప్రజలు అధిక మొత్తంలో నగదు, బంగారం తరలించే సమయంలో తగిన ఆధార పత్రాలు వెంట తీసుకుని ప్రయాణించాలని భవానీనగర్ ఎస్ఐ దామోదర్ తెలిపారు. గురువారం ఆయన భవానీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తలాబ్‌కట్ట వద్ద ఆయన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తరువాత డబ్బుతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి రాజకీయ నేతలు నగదు పంపిణీకి ప్రయత్నిస్తుంటారని పేర్కొన్నారు. అరికట్టేందుకు వాహనాల తనిఖీ చేపడుతున్నట్లు తెలిపారు. ఆధారాలు లేకుండా నగదు తరలించే వారిపై నిఘా కొనసాగిస్తున్నామన్నారు. అధిక మొత్తాల్లో నగదు తరలించే సమయంలో తగిన ఆధారాలు భద్రపర్చుకుని ప్రయాణించాలని, లేకుంటే స్వాధీనం చేసుకుని ఐటీ అధికారులకు అందజేస్తామని తెలిపారు. సరైన పత్రాలను అధికారులకు చూపించి ఆ మొత్తాలను తిరిగి అందుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

## బెల్ట్‌షాప్‌పై ఎక్సైజ్ దాడులు

• ఇరువురు అరెస్ట్ • 333 బీర్లు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న బీరు కాటన్లు, చిత్రంలో నిందితులు

మెహిదీపట్నం అక్టోబర్ 26 : ఇండ్ల మధ్యలో బెల్టుషాపు నిర్వహిస్తున్న ఇద్దరిని గురువారం గోల్కొండ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద 333 బీర్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. షేక్‌పేట్ అలిజాపూర్‌లో నివసించే దుర్గేశ్‌సింగ్, రాజేందర్‌సింగ్ బెల్టుషాపు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. గురువారం దాడులు నిర్వహించిన పోలీసులు వారిద్దరినీ పట్టుకుని 333 బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా లంగర్‌హౌస్ రింగ్ రోడ్ ప్రాంతంలో గౌరమ్మ అనే మహిళ కల్లు పాకెట్లు తీసుకెళ్తుండగా ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఆమె వద్ద 32 కల్లు ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. వీరు ముగ్గురినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు గోల్కొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శారద తెలిపారు. ఎవరైనా మద్యాన్ని అక్రమంగా అమ్మితే అరెస్టు చేస్తామని హెచ్చరించారు.

## భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి



ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అర్జున అవార్డు గ్రహీత, రాష్ట్ర వాలీబాల్ మాజీ క్యాప్టెన్ వెదిరె రవికాంత్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొత్తగూడ, కొత్తూరు,గుమ్మడవెల్లి, గుమ్మడవెల్లి తండాల నుంచి పాదయాత్రగా శబరిమలకు బయల్దేరి వెళ్లారు. గురుస్వామి సత్యనారాయణరెడ్డి, కుమార్, కొత్తగూడ మాజీ సర్పంచ్ రాయి చెట్టు యాదయ్య, సర్పంచ్ సాధ మల్లారెడ్డి పాల్గొన్నారు. క్షేమంగా వెళ్లి రావాలని వారు ఆకాంక్షించారు.
–కందుకూరు, అక్టోబర్ 26